3649

॥భా॥ వే౦॥ యజు

శ్రీరసు.

రాచవేటి కవిచే

రచియింపఁబడిన

గణికాగుణప్రవర్తనతారావళి.

ఇది,

పండితులచే బహిష్కరింపఁబడి.

పిళ్లారిసెట్టి - రాఘవయ్యానాయని వారి

స్వకీయ-

శ్రీభారతీనిలయముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపఁబడియె.

౧౮౮౩సం॥

శ్రీరస్తు.

గణికాగుణప్రవర్తనతారావళి.

శ్రీకంఠవరపుత్ర - సింధూర నిభగాత్ర కేకిరాట్పత్ర
సత్కీర్తిపాత్ర । తారకా సురజైత్ర తాపస సంస్తోత్ర
విమలైకచారిత్ర కమలనేత్ర । కలుషలతాదాత్రకర ధృత
ఘనవేత్ర విపులదైత్యాటవీవీతిహోత్ర । కమనీయ షడ్వ
క్త్రకపటనాటక సూత్ర నాకేశమిత్ర సేనాకళత్ర । వెల
యు వెలయాండ్రనైజవృత్తుల తెలుఁగు । జెప్పెదను పద్య
ఘటితనిజి త్తగింపు । సరసదరహాస భువనరంజన విలాస।
బుధజనోల్లాసచిరతనీపురనివాస ॥ ౧ ॥ వలపుట్టిపడఁతిమ్మి
కలుపుట్టితలఁగొట్టి కులకాంత పైప్రేమ దొలఁగ బెట్టి । గిలి
గింతలను బెట్టి కనిసి చెక్కిలిగొట్టి మొనసి కౌఁగిటఁ జేర్చి ముద్దు
బెట్టి । కొసరుపల్కులనుమానసమును గని పెట్టి చేవాసిధన
మెల్ల జేరఁబట్టి । పిదపకాలము దోషమది రోసి నూదితల్లి నను

గొల్పియిలువెళ్ళ గసటిగొట్టి । చేరఁగానీ కదుదనబి కాఁ
జేయు । వారకాంతలమదినమ్మవశమెఘువిని । సరస ॥
గచ్చపప్పును సురాకారంబుపులి పాలు గుల్లభస్మమునల్లి
తుక్కచెవుల । గొలిమియుజీర పేల్కాంగనె త్రెరు జెము
డాకీమాంసము బిచ్చకలగరంబు । మద్దివేరును మొదల్
మరిగలవస్తువుల్ భస్మంబు గావించిభానువార । ముసబిల్లి
డొక్కలోజొనిపిపుటము బెట్టితీసికాల్మడిబోసి తెంటిరేణు।
వంతలోనికిమంది డియతనియిల్లు । చూరగాగొను వేశ్యల
జేరదగునె - సరస॥ 3 ॥ తలవాకిలిల్లుగానిలిచిచేవి త్రెంబు
గలవానిగనిముద్దుగు లుకుతళుకు । జెళుకుజూపులవేగ వల
పించియింటికిబిలిపించి ముద్దిడిబిగియగౌగి । లించిలాలించి
తేలించినేర్పునవాని చేధనంబెల్లను జేరదీసి । కడపటవాని
బుకాపకేసిజేసి చంకజోలెలు వేసి జగతియందు । తిర్గాపె
మెత్తంగజేసి తక్కరితనమ్ము । లెమ్మెలను జూపువెల యాం
డ్రనమ్మడగునె - సరస ॥ ౪ ॥ తిత్తులై నాభికిదిగజారుకుచ
ములగవియుగట్టినయట్టి రవికతోడ । మరుకొంపసీ కాంగు
వరుగు బోల్సినదాని మరుగు పావడకుచ్చు చెరంగు తోడ
బొచ్చు రాలినకను బొమలగప్పదలిర్ప గాటుకదిద్దిన సిటు

తోడ । నందినందనకురులనందంబు గాజేర్చికట్టుసో రపు
లుగంటుతోడ । జెలిమికై సేసివంటింటిచెవులబోతు । కెర
పిబొజుగులవల వేయుగరితలకట-సర ॥ ౫ ॥ వావులుదబ్బర
వలపులూన హీకామినీణనున్నవిశ్వాసంబు చుక్కకై దురు।
చిత్తంబుకత్తెర సిరియేటి కాలువ కల్లలకునుతావు కపట
కుచ్చి । తమ్ముదుకుక్కసత్యంబునుమరిలేదుగానవారలనమ్మ
గానుజనునె॥। చేసెదు చందంబు శ్లేష్మంబులో బడ్డ యీగ
కైవ డిదాని యిల్లు విడిచి । పోవగాలేక గడగోలు పోవ
జేయు । వారకాంతలగలనై నగోరదగునె-సరస ॥ ౬ ॥ తన
సతిబాసి సంతతిలేని దొక్కటి తనబంధుహితవి రోధంబు
రెండు । కైవల్యపదవిసంఘటన లేనిదిమూడు నలువురిలో
హేళనంబు నాల్గు । తనదేహ పటుత్వ మునుతప్పు టయు
నైదు బెంపార గాదలవంపులాఱు । వలురోగముల బాధ
బడిఖంటించుట యేడుచే జిడ్డువదలుటచే నెనిమిది । గానని
యష్టకష్టముల్ గలుగువార । కామినీజన సంగతి వీగ
నేని - సరస ॥ ౭ ॥ తనచేతిసొమ్మెల్లదాసికర్పణ జేసిబదు
లుతా జెందెడు ఫల ముపినుడు । మేహవ్రణంబులు పేరొన్న
కాకపొక్కుసవాయిమాదంముకొఱుకుతెలుపు । గొలుచు

నల్లముదిన్నకోతి చందమునబం డ్లిగిలించుకొనితన యింటి
వారి । చేతరోతలబడి చేడ్పడియుబ్బల బడిసిగ్గులేక వెంబడి
నెదాని । యింటికేగిననదిచీకిలించటగొట్టె । యర్ధచంద్ర
ప్రయోగంబులాచరించు - సరస ॥ ౮ ॥ వలనొప్పగూడల
వాయికుంపటిగాడి కొడిపొయ్యిజలదారి కొక్కబొక్క ।
కుండ్యారిబుమలమందుకూపంబు మురిగినపాతరబఱుగబ్బ
రోతగుంట । శిశ్నంబులకునొరచి వుకుచర్మవుతిత్తిమూత్ర
రేతోరక్తములుస్రవించు । కొనమానిక దార్లక్షును రూక
లార్జించు ధనరేఖ గలయోని దాని వలన । విటుల వల
పించివారి జీవిత్తమెల్ల । కొల్లగొనువారి మదిలోన గోర
దగునే॥ సరస ॥ ౯ ॥ ఎట్టిమడ్డియునైన నేకరివాడయినగడ్డి
వాడైననుక్రూరుడయిన । పంగువైననుమాన భంగుడయి
ననుకులభ్రష్టుడైననుమహాదుష్టుడయిన । పాపియయినను
సురాపానియైనను పరదేశియయినను నేభ్యరాశియయిన ।
కడగి జేకొర్ది రొక్కము దెచ్చి యిచ్చిన వాడె ప్రోతియ్య
విల్కాడువాని । జేరరాదీసికూరిమిగూరిపోసి । కడనుమది
రోసిపొమ్మనుగరితలవుర॥ సరస ॥ ౧౦ ॥ పలుబీజములవుట్టు
వులుమానహీనులు తులవలౌవెలవెలందుల తెలుంగు । వులి

ందుజోగుల కలిమి గోమటిసాక్షి కలలోని ముల్లెయిచ్చె
గలనడత । రచ్చకూటముబండరాయిదొమ్మరిడోలుసంత
కుజ్జరివార కాంతగృహము । మనముపిక్కటుగళంబు నగర
ంబును వలపుకులుకుదేనె లాలుకు పలుకు । అమరుమా
నకదారుల దమిఁజేయు । విటులునూతినిబడువారి విధము
గాదె- సరస ॥ ౧౧ ॥ హితవునరప్పించిరతులచే మెప్పించి
కదసిమోముగదించి గారవించి । మాటలదేలించిమానము
దూలించి యుపముచేవి త్తంబునపహరించి । మదిగరగించి
బల్మపతలు బుట్టించి కులికికౌగిట జేర్చి కుస్తరించి । తుది
లేమిగనివానిచూషిం చితనయింటి పంచారునిగ నెంచిపరి
హసించి । పొమ్మనుచుబొమ్మరిలివాడుబోవకాల్లు । రాక
యుండగ సేతురారమణులరయ-సరస ॥ ౧౨ ॥ జలచరం
బులబట్టు వలరీతిబోజుగల భ్రమయించుకపట నేత్రములు
గలిగి । లోలోటారము గాంచిలోకులసహ్యంబు జెందకుం
డగనొండల్ ఒకిలి జేసి । శోణరంభాఫల స్థూలశిశ్నంబులదిగ
బ్రింగివెలిగ్రక్కు భగముగలిగి । వలపుట్టిపడగోరివచ్చిన
విటులసమ్మతిగూడి వారిచే నుతులువడసి । ధనములార్జించు
మానిక దారులిండ్ల । చేరు నరులకు నిడుములు జెప్పధ

రమె- సరస ॥ ౧౩ ॥ గుత్తవానికిదూగి మెత్తమంచము వేసి
చిటిచాప పైనొక్కనిటుని జేర్చి । రత్నకంబళియొక్క రమ
ణునకమరించి విసివల్కనొకనికవిడిదిజేసి । పంచతన్నెయు
నొక్క పాటి వానికిజూపి తెరచిరె పరిచార వరునకొసగి।
వంటిల్లునొకపాటి వరునకువిడియించి సందివానికి నొక్క
గొందిజూపి । యెందరనిగూడి యానంద మొందజేయు।
నేర్పునను ద్రవ్యమార్జించు నెలతలహహా ॥ సరస ॥ ౧౪ ॥
చింతపండాది గాబ్లిర వెలలేక వెచ్చమిచ్చెడి వైశ్య విటు
డొకండు । పునుగ త్తరునుగులాబ్ పొడి జనాజికీ రాటువాసన
లకులబ్బె వాడొకండు । చీరెలురవి కెలుచీటితానులుసిచ్చి
వచ్చునె స్రవుసాలెవాడొకండు । కోటీనవస్తుఫల్ కొంత
లేకనొసంగ గలయుష్టుడగు సాహుకారియొకడు । గాన
వేశ్యాలభగములుకంచురొళ్లు । గాగనిగ్గించెగాబోలు కమ
లభవుడు-సరస ॥ ౧౫ ॥ కదలుపల్లమిపైడికమ్మి చేబిగియించి
కప్పుపైఁడి చెంపకొప్పుపట్టి । కంటకసహ్యమౌ గుంటలు
బటిసట్టివవడ బుబ్బగనులొదవ్వుబెట్టి । కడిగియొనికెకెరకాల్క
యులపొడి గవేసిపైరొ మసమసలేపసివైచి । రసిగారుతీటను
మసిగుడ్డవడిమట్టుజుట్టి పైపావడ సొరదిగట్టి । చెలగిసిగసొ

గాడిని మేను చికిలిసేసి । మినుకు జూపెడు చానల మెచ్చ
నగునే॥సరస ॥ ౧౬ ॥ కలవానిధనమెల్లగరగించినెత్తిపైశిర
గోపమిడిచాలసటలుబన్ని । తిరిపెమేసియు నెత్తితేతెమ్మ
నదాని మరులుబాయక లజ్జమానిలేమి । చేతను విభ్రమ
జెందినిర్భయమున దారతమ్యజ్ఞాన దూరుడగుచు । తల్లి
మెడనుగల్గు నల్ల బూసలు సహా తెగనమ్మి దానికి దెచ్చి
యిచ్చి । యూడిగంబులు సేయుచు నుండునటుల । జెతు
రవ్వారకామినుల్ చెనటులకట-సరస॥ ౧౭ ॥ పాడుచావడి
లోన పవ్వళించి నయట్లు పేలాలు దూర్వార బెట్టినట్లు
కావేరికాలువ గని సేద్య మిడినట్లు దేనెదీసినపిప్పి దిన్న
యట్లు । ఎనసిబుడ్డనునమ్మియేటిలో దిగినట్లు పులిపిల్లలకు
పాలుపోసినట్లు । వేలుచన్నటియుయ్యాల యూగినయట్లు
పోతేక్షీటుమ బోయునట్లు । గాదెమానిక దారులకలిమి
చెలిమి । సేయువిటులకుదురవస్థచెప్పవశమె. సరస ॥ ౧౮॥
ననుబాసియింక కెన్నటికైనవేరొకని చెలిగూడన నిబాస
చేయవలయు । నామాటమీరక నటియింపనమ్మికల్ బుట్ట
గానానెత్తిముట్టవలయు । నామదిగోరికల్ నడెపించి నీచేతి
ధనమెల్లనాచేత దాచవలయు । నిరతంబునాయింట దర

గసినంపదల్ నెరయనంసారంబు జరపవలయు । ననుచ
బోధించితనపైని నెనరుబుట్టు । జేయుజగజంతలను చెంత
జేరదగునె-సరస ॥ ౧౯ ॥ రంగైనపూతమెఱుంగుచాడ్పు
గాకిబంగారుసొమ్ములబాతిమేడి । పండ్లచందమువడి గండ్ల
మాదిరిదూది ఫలముపోల్కెండమా వులతేఱుంగు । కను
చూపుమేరనుగనుపించు పర్వతంబున్నగోడ వ్రాసిన బూరె
లరయ । జలబుద్బుదంబు లవలె గరిదిన్నెట్టి వెలగపంటి
సాటిగలుగుమించు । మించునవ్వారకాంతలమి సుకులకును
భగ్నసివారలగూడనేపాటిసుఖము - సరస ॥ ౨౦ ॥ కే
మారుడుమేరమీరి పూవులగోరి గ్రూరుడై నామీద దూ
నేయు । సారెకునీరాకగోరి నీదారి కేకారివేసారిపల్లా
నిన్నా । దూరుచుదారికన్గూరినంతటనన్నుకూరిమితో చే
గారవించి । నీరజాననవాడు నేరంబు మదినుంచకేరీతినైన
నన్నేలుమంచు । మరిగి యరకాలిగిలిగింత లిడినమేలు ।
కొంటిననిబొంకవలవించుదంటలహాహా - సరస ॥ ౨౧ ॥
ఆకలివేళ పుల్లాకునాకిన యట్లు కాకిమాంసము కేకాచి
నట్లు । పాదరక్షలుతల పాగపైనిడినట్లుజలదారిలో కాలు
జారినట్లు । యానపాత్రమువార్ధి యందుమునిగినయట్లు

ండవాడునవనీతగొట్టినట్లు । ఏటిలోపలపూలతోట వేసిన
యట్లు మెడగండక త్తెరబడినయట్లు । భ్రమలబడిబల్లి తొట్టి
బడిన యట్లు । ననుభవముగా దేవారకామినుల జెలిమి-స॥
నయాటపాటలకును సాటిగలబోటు లనుగానవటిగర్వ
మైన జెలంగి । తనుమెచ్చి చనువిచ్చి ధనమిచ్చితనయింటికిని
చ్చి విటులచే వినుతులొంది । పలుబీజముల పుట్టు కలు
నకలవృత్తిగలిగి నేర్పునను మెప్పులమెలంగి । మానాభి
నమల్లాని యెవ్వడుచేతిలోని కాసిచ్చెబోవాని గోటి।
కూమి గానబాధ చేసిపూని । పుడకవిశ్వాస మన
ప్పుపడతుఃపుర-సరస ॥ ౨౩ ॥ దబ్బరకత్తెలుతాటోటు
టలు కపటచిత్తులు క్రూర కఠినహృదయ । లాచార
నులునల్పులువంచనాపరులు మత్తులుసురాపానరతులు।
లు కృతఘ్నులు కడుచెనంటులుమాయ దారులు స్వే
చ్ఛావిహారులరయ । మోహకారులుబలు మోసకారులు
నెదురగస్పడెడు రక్కసులు దలవ । నిట్టిపెశ్యల మది
నమ్మినట్టివిటుల । కెట్లుసమకూరుసౌఖ్యమేపట్లనైన-సరస॥
కాననంబున జంద్రకాంతి పర్వినయట్లు దారుభూషణము
దాల్చినట్లు । గంపుకోతికె పెద్దపుండుబుట్టినయట్లు మొనసి

తెరువుకునుండ మోసినట్లు । రోతపైచేకొందగాత వేసిన
యట్లుతూమునుకాలువ లోనదూరినట్లు । గూటముపైకొంత
గూర్చుండుకొనినట్లు తామ్రపాత్రనుపాలు ద్రావినట్లు।
గాదెయీవార కాంతలగలయసుఖము । తుదనుయనుభవ
మునగానిదోచబడనునుస॥ ౨౫ ॥ పాడిలోజక్కెరపాల్పోసి
యటువేప విత్తునాటిన చేను విడిచి పోనె । బూడిదెలో
మంత్ర పూర్వకం బుగనాజ్య ధారలుంచిన శిఖల్ దార
సిలునె । చౌటభూములయందు జల్లినధాన్యముల్ విఫలమై
బోవకవృద్ధియగునె । గొడ్డావుకెంత దాగడ్డ వేసిననొక్క
డుడెత్తుపాలు చేబిడ్డకేడునె । అటులవేశ్యల కెంతసహాయ్యు
పడిన। గానివానికిమరలనక్కరకుగలదె-సరస॥ ౨౬ ॥ పాలు
పారచక్కెర పూత బూసినవిషం బులనుమీ వెలవెలం
దులపలుకులు । మన్నారనున్నగా వెన్నమెత్తనశిలల్ సుమ్మి
యావెలయాండ్ర నెమ్మనములు । చొక్కమార తొప్పలు
చెక్కెరకేళ్లు సుమ్మి భాగ్రవార కామినులచేష్ట । లంగ
సౌష్టవముల రంగారు గ్రహములు సుమ్మిబోగము వారి
సోయగములు । కాంచినంతనెపిత్తపై కళ్యమంటి। నంతనె
ధనక్షయంబగుజంతలవుర-స॥ ౨౭ ॥ వెలవెల్లందులపొందు

కలలందునిరసించి సూనృతవాక్య విస్ఫూర్తిఁగాంచి । సమయవర్ణాశ్రమాచార ములనునెంచి హీనుల చెల్మితృణీకరించి । సమచిత్తులై పేద సాదలరక్షించి గౌరవ గాంచి ప్రఖ్యాతిమించి । వారకాంతాగుణవతిఁ గల్గొను సీసతారావళిజేయురాచ । వేటికవినేలుకుందునివినుత జేసి । పొందగావలెనిహపరభోగములను । పరసదరహాసభువన రంజనవిలాస । బుధజనోల్లాసవిరతఃపురనివాస ॥ ౧౮॥......

గణేశాగణప్రవర్తనతారావళి.

సంపూర్ణము.